# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 490 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, గురువారం.16.10.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## పీజీఆర్ గార్డెన్స్ లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి సంస్మరణ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి.



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య.. మంత్రివర్గం శాసనసభ్యులు తదితరులు నివాళులర్పించారు

## అమరావతి మంత్రి నారా లోకేష్ మీడియా సమావేశం.




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చింది.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మార్చబోతుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద ఏపీకి పరిశ్రమలు తరలివస్తున్నాయి.. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. గూగుల్ పెట్టుబడి వల్ల లక్ష మందికిపైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. సెప్టెంబర్-2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను.. గూగుల్ ప్రతినిధులకు డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెలరోజుల్లో యూఎస్‌కు వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశాను.. 2024 నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిశారు. ఇదే అంశంపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు.. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్నిచోట్ల చర్చలు జరుగుతున్నాయి : మంత్రి నారా లోకేష్

## దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి చంద్రబాబు



**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

అమరావతి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ పర్యటనపై ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. "గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు నిన్న ఒప్పందం చేసుకున్నాం. ఈ హబ్ రావడంలో ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉంది. గూగుల్ రావడానికి మంత్రి నారా లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చింది. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది." అని చంద్రబాబు తెలిపారు.

## కానరాని పరిశ్రమలు

కాకినాడ ప్రతినిధి : కాకినాడ సెజ్ ప్రాంతంలో పరిశ్రమల జాడ కనిపించడం లేదు. పరిశ్రమలు వస్తే తమకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువత ఆశలపై ఏళ్ల తరబడి ప్రభుత్వాలు నీళ్లు చల్లుతున్నాయి. టిడిపి కూటమి ప్రభుత్వం హయాంలోనైనా న్యాయం జరుగుతుందని సెజ్ బాధితులు ఆశిస్తే, అధికారం చేపట్టి ఏడాదిన్నర దాటినా ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కాకినాడ సెజ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2003లో ఏర్పాటైంది. 2005 డిసెంబర్, 2006 జనవరిలో భూ సేకరణకు నోటిఫికేషన్ జారీ అయింది. కాకినాడ పరిసరాల్లో ఒఎన్‌జిసి ఆధ్వర్యంలో రిఫైనరీ ఏర్పాటుతో సహా పలు ఆయిల్ కంపెనీలు వస్తాయని నాటి ప్రభుత్వం చెప్పుకొచ్చింది. కానీ, కెఎస్ఇజడ్ కోసం 2007 ఏప్రిల్ 23న కేంద్రం నుంచి అనుమతులు వచ్చాయి. అంటే అనుమతి రాకముందే సెజ్ పేరుతో అప్పటికే అమల్లో ఉన్న 1884 భూసేకరణ చట్టం 4 (1) నిబంధన ప్రకారం ఈ ఉత్తర్వులిచ్చారు. నాడు 2,587.50 ఎకరాల పరిధి మేరకు మాత్రమే కాకినాడ సెజ్‌కు కేంద్రం అనుమతులిచ్చింది.

## ఏపీలో ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్న ప్రాజెక్టులు ఇవే

**గురువారం కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన**
**వివరాలు వెల్లడించిన పీఎంవో**
**రూ.13,430 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ**
**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పలు అభివృద్ధి కానుకలు అందించనున్నారు.**

**కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, రహదారి, రైల్వే రంగాల అభివృద్ధికి ఊతమిచ్చే పలు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి రేపు (అక్టోబర్ 16న) శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి పర్యటన వివరాలను పీఎంవో అధికారికంగా ప్రకటించింది.

రూ.13,430 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

కర్నూలు జిల్లా పర్యటనలో ప్రధానమంత్రి మోదీ సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల ప్రాజెక్టులు ఉండగా, ఇవి రాష్ట్రాభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

కర్నూలు - 3 పూలింగ్ స్టేషన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ - రూ.2,880 కోట్లు

కర్నూలు జిల్లా అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, రూ.2,880 కోట్ల వ్యయంతో కర్నూలు%-%3 పూలింగ్ స్టేషన్ అనుసంధాన ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ నిర్మాణానికి ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాయలసీమలో విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచుతుంది.

పారిశ్రామిక కారిడార్లు - రూ.4,920 కోట్లు

ప్రధానమంత్రి మోదీ ఓర్వకల్, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి పనులకు, అలాగే పాపాఘ్ని నదిపై వంతెనకు, ఎస్. గుండ్లపల్లి%-%కనిగిరి బైపాస్ రహదారికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులను ఎన్ ఐ సి డి ఐ టి మరియు ఏ పి ఐ సి సంయుక్తంగా అమలు చేస్తాయి.

ఈ రెండు కారిడార్లు పూర్తయితే సుమారు రూ.21,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించనున్నాయి. అంతేకాకుండా లక్ష మందికి పైగా ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉంది.



రాయలసీమ పారిశ్రామిక వృద్ధికి ఇది కీలక దశగా నిలుస్తుంది.

రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులు

సబ్బవరం - షీలానగర్ గ్రీన్ ఫీల్డ్ రహదారి: రూ.960 కోట్ల వ్యయంతో నిర్మాణం ప్రారంభం.

పీలేరు - కాలూరు నాలుగు లేన్ల విస్తరణ: రూ.1,140 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన.

గుడివాడ - నుజెళ్ల రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి కూడా శ్రీకారం.

రైల్వే ప్రాజెక్టులు, రోడ్డు ప్రారంభోత్సవాలు

కొత్తవలస - విజయనగరం నాలుగో లేన్ రహదారి (రూ.1,200 కోట్లు) ప్రారంభోత్సవం.

పేందుర్తి - సింహాచలం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ప్రారంభం.

కొత్తవలస - బొద్దవార, శిమిలిగుడ%-%గోరాపూర్ రైల్వే సెక్షన్లు జాతికి అంకితం.

గెయిల్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం.

శివాజీ స్ఫూర్తి కేంద్ర సందర్శన

పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి మోదీ మొదటగా శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి, ఆ తర్వాత కర్నూలులో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు.


## మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించిన మంత్రి నారా లోకేష్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. సామాన్య కుటుంబం నుంచి దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా ఎదిగారు. 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా కీర్తి గడించారు. రాష్ట్రపతి పదవికే వన్నె తీసుకువచ్చిన అబ్దుల్ కలాం . తన ప్రసంగాలతో యువతలో స్ఫూర్తి నింపారు. అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం. ఎందరికో ఆదర్శంగా నిలిచిన అబ్దుల్ కలాం సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం. మంత్రి నారా లోకేష్



## భారత క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం కి మహనీయునికి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ సీఎం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

భారత క్షిపణి పితామహుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.










# "సి" గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

## ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం. గుడెబల్లూర్ గ్రామం.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాలను గుడెబల్లూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గణేశ్ సింగ్ సందర్శించి అకాడమీక్ అంశాలను పరిశీలించారు.తరగతి గది భోదన, సి గ్రేడ్ విద్యార్థుల సామర్థ్యాలు, టీ యల్ యం వియోగం, టీచింగ్ డైరీ ఏఐ కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణ, డిజిటల్ కరికులమ్ అమలు గ్రంథాలయ పుస్తకాల వినియోగం, విద్యార్థుల పఠన సామర్థ్యాలు, గ్రంథాలయ రిజిస్టర్ నిర్వహణ మధ్యాహ్నం భోజనం అమలు తీరుతెన్నులను పరిశీలించారు. పాఠశాల రికార్డులు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నది, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని వారి ధృషికి తెలియపరచడం జరిగింది. ఈ రోజు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి రవికుమార్, ఆస్మా నిషాత్, పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష, సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, సురేఖ, హాఫీజా విధులకు హాజరయ్యారు.

# అబ్దుల్ కలాం జీవితం ఆదర్శణీయం..

## తెలుగు.ఉపన్యాసకులు,సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఊట్కూరు. మండలం భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరకి ఆదర్శనీయమని తెలుగు ఉపన్యాసాలు,సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ భారతమాత కన్న ముద్దుబిడ్డలలో అబ్దుల్ కలాం రత్నం లాంటివారని,దీక్ష పట్టుదల ఉంటే సామాన్యుడు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించిన గొప్ప మానవతావాది కలామని తెలిపారు.యువతను తన ప్రసంగాలతో ప్రభావితం చేసిన మహా మేధావి అబ్దుల్ కలాం అని,సాధారణ వ్యక్తి నుంచి మిస్సైల్ మాన్ గా అబ్దుల్ కలాం ఎదిగారని,శాస్త్ర సాంకేతిక రంగంలో విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కలా%శీ% అని కొనియాడారు.కలాంకు విద్యార్థులు అంటే అమితమైన ప్రేమని అందుకే ఆయన జయంతి సందర్భంగా అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు.అబ్దుల్ కలాంకు 40 కి పైగా విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్ తో సత్కరించాయని,భారత ప్రభుత్వం పద్మభూషణ్,విభూషణ్ తో పాటు భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ప్రధానం చేసిందని గుర్తు చేశారు.అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలని మహేష్ గౌడ్ కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేసిన మాగంటి సునీత ఆమెతో పాటు కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యేలు కేటీఆర్, తలసాని యాదవ్, పద్మారావు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి

# బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డిని ప్రకటించిన అధిష్టానం.

# జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన. వి దీపిక కు సన్మానం

## రాష్ట్ర ఉపాధ్యక్షులు.పి ఈ టీ గోపాలం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగిన 44వ, జూనియర్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా, ఊట్కూర్ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరము చదువుతున్న వి.దీపిక, నారాయణపేట జిల్లా బాలికల జట్టు తరుపున ఆడి, 4వ స్థానం పొందుటకు కృషిచేసి, జాతీయస్థాయి జూనియర్ బాలికల షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన వి.దీపికను ఈ నెల 15న మక్తల్ ఊట్కూర్.బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మంజుల, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఘనంగా సన్మానించి, అభినందించారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన వి. దీపిక నవంబర్ 5 నుండి 10 వరకు ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ లో జరుగు జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ జట్టు తరపున పాల్గొంటుందని పాఠశాల ప్రిన్సిపల్ మంజుల తెలిపారు. ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ మా పాఠశాల బాలికలు జాతీయస్థాయి క్రీడల్లో కళ్యాణి, హేమలత దీపిక పాల్గొనుటకు కృషిచేసిన కోచ్ బి. గోపాలం, పి ఈ టి లావణ్య లను అభినందిస్తూ, క్రీడలకు ,క్రీడాకారిణులకు పూర్తి సహకారం అందిస్తానని, సంతోషాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉ ంటుందని, స్పోర్ట్స్ కోటాలో సర్టిఫికెట్స్ ఉద్యోగాల కొరకు, పై చదువుల కొరకు ఉ పయోగపడతాయని కష్టపడి ఇష్టపడి చదివి క్రీడల్లో రాణించాలని మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొన్న కళ్యాణి, దీపిక, హేమలత, రాణి ,నవనీత, లక్షి ప్రియ, నీరజ లకు సర్టిఫికెట్స్ అందజేశారు. అలాగే హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొన్న తేజస్విని, బ్లెస్సీలను సన్మానించి, సర్టిఫికెట్స్ అందజేశారు. జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనుటకు కృషిచేసిన కోచ్ బి. గోపాలమును, పీఈటీ లావణ్యను ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించి, అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారిణులను పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థినులు అభినందించారు.

# ట్యాంక్ బండ్ సుందరీకరణ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఏర్పాట్ల పరిశీలన..



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ట్యాంక్ బండ్ సుందరీకరణ, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్ల ను అధికారులు, మక్తల్ కాంగ్రెస్ నాయకులు ఏ. రవికుమార్ వాకిటి శ్యామ్ హనుమంతు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు%ు% కావాలి రాజేందర్, దండు రాము గార్లు పరిశీలించారు, దాదాపు మూడు కోట్ల 70 లక్షల నిధులతో ట్యాంక్ బండ్ సుందరీకరణ అభివృద్ధి పనులను ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించనుండగా. రాష్ట్ర పాడి పశుసంవర్ధక, క్రీడా యువజన, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో పనులు చేపట్టనున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాట్లను మున్సిపల్ ఏఈ నాగ శివ, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. మక్తల్ పట్టణ శివారులోని మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధిపరిచి పర్యాటకపరంగా అత్యున్నత స్థాయిలో నిలిపే విధంగా మంత్రి వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఇంట్లోనే బెల్ట్ షాపు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

హైదరాబాద్ లో అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్న ఇద్దరు మహిళల అరెస్టు.... 173 మద్యం సీపాల స్వాధీనం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎక్సైజ్ సీఐ బిక్షారెడ్డి ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి పలు ప్రాంతాల్లో తనిఖీలు... బోరబండా ఇందిరానగర్‌లో ఇద్దరు సంచుల్లో పెట్టి మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు. ఇద్దరు మహిళలు వద్ద ఉన్న సంచుల్లో తనిఖీలు చేసి 173 మద్యం బాటిళ్లును స్వాధీనం. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లలో క్వార్టర్లు, హాఫ్‌లు, బీరు బాటిళ్లు ఉన్నాయి.ఈ కేసులో ఈ శ్వరమ్మ, మరియాలను అరెస్టు చేసి మద్యం సీసాలతో పాటు అమీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగింత...

# రౌడీ షీటర్ కొడుదుల నవీన్ రెడ్డిపై నగర బహిష్కరణ నోటీసు జారీ

## రాచకొండ సీపీ జి. సుధీర్ బాబు ఆదేశాలు 6 నెలల బహిష్కరణకు సన్నద్ధం





నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా అక్టోబర్ 15 రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు ఐపీఎస్, స్థానికంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో నిమగ్నమైన రౌడీషీటర్ కొడుదుల నవీన్ రెడ్డిపై నగర బహిష్కరణ నోటీసు జారీ చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫస్లీ, సెక్షన్ 26(1) ప్రకారం ఈ చర్య చేపట్టారు.

కేసు వివరాలు:

ఆదిబట్ల ఎస్.హెచ్.ఓ. సమర్పించిన నివేదికలను పరిశీలించిన అనంతరం, రాచకొండ కమిషనర్ సెప్టెంబర్ 30, 2025న ఈ ఆదేశాలను జారీ చేశారు. నవీన్ రెడ్డి (32), రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ మండలం, మన్నెగూడలోని తిరుమల హోమ్స్ నివాసి. ఇతను అసలు నల్గొండ జిల్లా, ముషంపల్లి గ్రామానికి చెందినవారు.

వ్యాపారవేత్తగా పేరుతో స్థానికంగా అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నవీన్ రెడ్డిపై దాడి, హత్యాయత్నం, క్రిమినల్ బెదిరింపులు, అల్లర్లు వంటి పలు కేసులు నమోదయ్యాయి.

తరచూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, సాక్షులు పోలీసులకు సహకరించకుండా అడ్డుకోవడం వంటి చర్యలతో నవీన్ రెడ్డి స్థానిక శాంతిభద్రతలకు ముప్పు కలిగిస్తున్నారని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో, కమిషనర్ జి. సుధీర్ బాబు ఆదేశాల మేరకు, ఏసీపీ ఇబ్రహీంపట్నం ద్వారా నవీన్ రెడ్డికి నోటీసు అందజేయబడింది. నోటీసు అందుకున్న ఏడు రోజులలోపు తనపై నగర బహిష్కరణ ఎందుకు విధించకూడదో వివరణ ఇవ్వాలని ఆయనను ఆదేశించారు. వివరణ సంతృప్తికరంగా లేని పక్షంలో, అతన్ని రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధి నుండి 6 నెలలపాటు బహిష్కరించే అవకాశం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసు వర్గాల ప్రకారం, ప్రజల భద్రతను కాపాడే దిశగా ఇలాంటి చర్యలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# ఎన్నికల్లో పోటీ చేయట్లేదు.. ప్రశాంత్ కిశోర్ సంచలన ప్రకటన

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ప్రశాంత్ కిశోర్

పార్టీ సంస్థాగత పనులకే పరిమితం అవుతానని స్పష్టీకరణ

తేజస్వి యాదవ్ కంచుకోట రాఘోపూర్‌పై పీకే పూర్తిస్థాయి గురి

అమేథీలో రాహుల్‌కు పట్టిన గతే తేజస్వికి పడుతుందని వ్యాఖ్య

కులం చూసి ఓటేయొద్దంటూ ప్రజలకు ప్రశాంత్ కిశోర్ హితవు

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15




ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ (పీకే) సంచలన ప్రకటన చేశారు. నవంబర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ప్రకటించారు. అయితే, ఆర్జేడీ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా తేజస్వి కంచుకోట అయిన రాఘోపూర్ నియోజకవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఆయన చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి.

"నేను పోటీ చేయను. ఇది పార్టీ తీసుకున్న నిర్ణయం. పార్టీ విస్తృత ప్రయోజనాల కోసం నేను ప్రస్తుతం చేస్తున్న సంస్థాగత పనులనే కొనసాగిస్తాను" అని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. తేజస్వి యాదవ్‌పై రాఘోపూర్ నుంచి పీకే పోటీ చేస్తారంటూ వస్తున్న ఊహాగానాలకు ఈ ప్రకటనతో తెరపడింది.

అయితే, ఎన్నికల బరిలో లేకపోయినా తన పోరాటం తేజస్విపైనే అని పీకే పరోక్షంగా చాటారు. అక్టోబర్ 11న తేజస్వి యాదవ్ సొంత నియోజకవర్గమైన రాఘోపూర్‌లోనే ఆయన తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమేథీలో రాహుల్ గాంధీని ఎలా ఓడించారో, రాఘోపూర్‌లో తేజస్వి యాదవ్‌ను కూడా అంతకంటే గట్టిగా ఓడిస్తాం" అని శపథం చేశారు. పాట్నాకు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ నియోజకవర్గంలో పర్యటించిన పీకేకు స్థానిక మద్దతుదారులు డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు.

గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో మమేకమైన ప్రశాంత్ కిశోర్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరైన రోడ్లు, పాఠశాలలు, కనీస సౌకర్యాలు లేవని ప్రజలు ఫిర్యాదు చేయడంతో, ఆయన స్థానిక ఎమ్మెల్యే పనితీరును తీవ్రంగా విమర్శించారు. "కేవలం కులాన్ని చూసి తప్పుడు వ్యక్తికి ఓటు వేస్తున్నారు. మీ ఎమ్మెల్యే రెండుసార్లు ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఎప్పుడైనా మీ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగలిగారా?" అని గ్రామస్థులను, ముఖ్యంగా మహిళలను ఉద్దేశించి ప్రశ్నించారు. చాలామంది తేజస్వి యాదవ్‌ను కలవడం కూడా సాధ్యం కాదని చెప్పడం గమనార్హం. ఈసారి తేజస్వి మరో స్థానం నుంచి కూడా పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోందని కూడా పీకే పేర్కొన్నారు.

# అనారోగ్యం పార్టీ పంధా విషయంలో విభేదాలతోని సరెండర్

## సంక్షోభ సమయంలో మావోయిస్టు పార్టీకి భారీ షాక్



మహారాష్ట్ర/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

సిపిఐ (మావోయిస్టు) అగ్రనేత పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ మహారాష్ట్రలోని గర్చరోలి పోలీసుల ఎదుట మంగళవారం లొంగి పోయారు ఆయనతోపాటు మరో 60 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా సరెండర్ అయ్యారు ఈ లొంగుబాటును పోలీసులు దృవీకరించినప్పటికీ లొంగుబాటు నిజమేనని చతిస్గడ్ డిప్యూటీ సీఎం విజయశర్మ ప్రకటించారు విరమించాలని త్యాగాలు వృధా, అవుతున్నాయని వేణుగోపాల్ ఇటీవల ప్రకటించాక ఆయన లొంగిపోతారంటూ వార్తలు వచ్చాయి అంతా భావించినట్లుగానే ఆయన సరెండర్ అయ్యారు కాగా మల్లోజులా లొంగుబాటు బాటును మహారాష్ట్ర సీఎం బుధవారం ప్రకటించారు

మావోయిస్టు అగ్రనేత మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముందు లొంగిపోయారు మావోయిస్టు నాయకుల సభ్యులకు భారత రాజ్యాంగ ప్రతులను అందజేసిన ముఖ్యమంత్రి పడ్నవిస్ అమిత్ షా ప్రకటించిన మార్చి 31 వరకు మావోయిస్టు అనే వారు లేకుండా చేయడమే లక్ష్యంగా ఎదురుకాల్పుల్లో చావడమో లొంగి పోవడమో జరుగుతుంది అన్నట్టే జరిగింది అని అన్నారు

## బుధవారం రోజు మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేయనున్న జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

తెలంగాణ భవన్ నుండి షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళి నామినేషన్ వేయనున్న మాగంటి సునీత నామినేషన్ కార్యక్రమానికి హాజరు కానున్న కేటీఆర్, హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరే ముందు 10 గంటలకు మీడియాతో మాట్లాడనున్న కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు

## ఎస్ జి ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు




**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్( ఎస్ జి ఎఫ్) ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో నిరుపేద ముస్లిం కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేసారు. ఉమెన్స్ గిల్డ్ జిల్లా భాధ్యురాలు ఎం.జ్యోతిరాణి, చుంచు అంజలి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## 2025 డి ఎస్ సిద్వారా ఎంపికైన ఉపాధ్యాయుల వేతనాలపై ముఖ్య సమాచారం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

తాజా సమాచారం ప్రకారం, డి ఎస్ సి ద్వారా నియమితులైన కొత్త ఉపాధ్యాయులు అక్టోబర్ 3వ తేదీ నుండి ట్రైనింగ్ కార్యక్రమాలకు హాజరై, ఫేషియల్ అటెండెన్స్ నమోదు చేశారు. ఈ నేపథ్యంలో, విద్యాశాఖ ఉన్నతాధికారులు వెల్లడించిన ప్రకారం అక్టోబర్ 3వ తేదీ నుండి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు అదే తేదీ నుండి వేతనాలు చెల్లించే విధంగా ఉత్తర్వులు త్వరలో విడుదల అయ్యే అవకాశం ఉంది.


## నాటి ప్రధాని అప్పు చేసి కొన్న కారు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

ఢిల్లీలో అడుగుపెట్టే వారు చాలామంది లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్లోని ఈ ఫియట్ కారుని చూడాలని కోరుకుంటారు. దీని ఖరీదు అప్పట్లో రూ. 12వేలు. తన దగ్గర రూ. 7వేలే ఉండటంతో, శాస్త్రి మరో రూ. 5వేలు లోన్ తీసుకొని దీన్ని కొన్నారు. కానీ, తరువాత ఏడాదికి లోన్ తీర్చకుండానే ఆయన కన్నుమూశారు. ప్రభుత్వం తరఫున లోన్ మాఫీ చేస్తామని ఇందిరా గాంధీ చెప్పినా, శాస్త్రి భార్య లలిత మాత్రం తన పింఛను నుంచే క్రమంగా ఆ లోన్ తీర్చారు.


## కొడుకు పట్టించుకోవడం లేదని రూ.3 కోట్ల ఆస్తిని ప్రభుత్వానికి దానం చేసిన మాజీ ఎంపీపీ



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

ఆ స్థలంలో తన భార్య జ్ఞాపకార్థం ఒక భవనం నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో తన కొడుకు రంజిత్ రెడ్డి ఆస్తి లాక్కొని ఇంటి నుండి గెంటేశాడని, తన కూతురికి కట్నం కింద ఇచ్చిన భూమిని సైతం ఆక్రమించాడని ఆవేదన వ్యక్తం చేసిన మాజీ ఎంపీపీ (2006-11) గోలి శ్యామ్ సుందర్ రెడ్డి తన సొంత ఇంటిని, తన భార్య పేరిట ఉన్న భూమిని సైతం లాక్కున్నాడని, అదేంటని అడిగితే తనపైనే దాడి చేశాడని శ్యామ్ సుందర్ రెడ్డి ఆందోళన ఈ క్రమంలో తనకున్న 6 ఎకరాల భూమిలో 3 ఎకరాలను ప్రభుత్వానికి ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు, హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్‌కు తెలిపిన సదరు వ్యక్తి ఆ స్థలంలో చనిపోయిన తన భార్య వసంత పేరిట ఒక భవనం నిర్మించాలని, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన వారికి ఇది ఒక గుణపాఠం కావాలని పేర్కొన్న శ్యామ్ సుందర్ రెడ్డి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రెండో రోజు 11 నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు



Returning Officer 61-Jubilee Hills Assembly Constituency, Hyd.

Report No. 2

Due on: 13.10.2025 to 21.10.2025
Date from the date fixed for filing of nomination till the last date for filing of Nominations.

From
The Returning Officer, 61- Jubilee Hills AC

To
The Chief Electoral Officer, Telangana State, Hyderabad.

Sir,

Sub: Bye-election to 61- Jubilee Hills Assembly Constituency – Daily report of nominations filed– Reg.

****

The list of nominations received upto 03.00 PM on 14.10.2025 in respect of 61- Jubilee Hills Assembly constituency in Form 3-A is sent herewith.

ABSTRACT

| Sl. No. | Name of Candidate | Party Affiliation | No. of sets filed |
|---|---|---|---|
| 1 | BINGI RAMULU | INDEPENDENT | 1 |
| 2 | KANDADI MANIPAL REDDY | INDEPENDENT | 1 |
| 3 | MACHCHERLA VENKAT REDDY | PAATA PARTY | 1 |
| 4 | GONTI SREEKANTH | INDEPENDENT | 1 |
| 5 | MULYA SANJEEVULU | INDEPENDENT | 1 |
| 6 | MOHAMMED MANSOOR ALI | ANNA YSR CONGRESS | 1 |
| 7 | PANUGOTU LALASINGH | INDEPENDENT | 1 |
| 8 | JAJULA BHASKAR | SHRAMAJEEVI PARTY | 1 |
| 9 | VEMULA VIKRAM REDDY | INDEPENDENT | 1 |
| 10 | PABBATHI SRIKRISHNA | INDEPENDENT | 1 |
| 11 | LANTU CHANDRA SHEKHAR | ALL INDIA KISAN JANATHA PARTY | 1 |
| | TOTAL | | 11 |

Encl: Form 3-A


Yours faithfully,
Returning Officer
61- Jubilee Hills
Assembly Constituency
Hyderabad District

Copy submitted to the District Election Officer & Commissioner GHMC, Hyderabad District

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

రెండు రోజుల్లో మొత్తం 21 నామినేషన్లు దాఖలు.

## గాయని బాలసరస్వతి కన్నుమూత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

తెలుగు సినీ సంగీత ప్రపంచానికి విషాదం మిగిలింది. తొలి తెలుగు గాయని బాలసరస్వతి ఈరోజు ఉదయం కన్నుమూశారు. ఆమె ఆకస్మిక మరణంతో సంగీత అభిమానులు, సినీ ప్రముఖులు షాక్కు గురయ్యారు. స్వర మాధుర్యంతో తెలుగు పాటలకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన బాలసరస్వతి, అనేక హిట్ చిత్రాలకు తన గాత్రాన్ని అందించారు. కాగా ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు సంతాపం తెలిపారు.

## తడి, పొడి చెత్తపై అవగాహన

గణపవరం : తడి, పొడిచెత్తపై ప్రతిఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని డిపిఆర్ఒ ఎన్.రామ్‌నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం సరిపల్లిలో గల చెత్త సంపద తయారు కేంద్రంలో జరిగిన సిబ్బందికి శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గణపవరం, ఉండి మండలాల నుండి హాజరైన సిబ్బందికి ఆయన చెత్తసంపదపై అవగాహన కల్పించారు. మండలాల్లో ప్రతి వెయ్యి మందికి ఒక ట్రైనర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వారికి రూ.5 వేలు గౌరవ వేతనం అందజేస్తామన్నారు. ట్రైనర్ స్థానికులకు తడిచెత్త, పొడి చెత్త సంపదపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న గణపవరం ఎంపిడిఒ ఆర్.బేబిశ్రీలక్ష్మి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వణపై పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ఒకరోజు శిక్షణా కార్యక్రమంలోపాల్గొన్నవారు గ్రామాల్లో తడిచెత్త, పొడిచెత్తతో సంపద తయారీపై కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సరిపల్లి సర్పంచి చనుమూరి లక్ష్మీ భవాని, కార్యదర్శిడి.రామాంజనేయులు,గణపవరం,ఉండి మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేష్ నాయుడు ఫోన్ ఓపెన్ చేస్తున్నారు!

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**



లిక్కర్ స్కామ్‌లో కీలక నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బినామీ వెంకటేష్ నాయుడు ఫోన్ ను ఓపెన్ చేసేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. గతంలో వెంకటేష్ నాయుడు నోట్ల కట్టలు లెక్క పెడుతున్న వీడియో వెలుగులోకి వచ్చినప్పుడు తమ అనుమతి లేకుండా ఫోన్ లో వీడియోలు లీక్ చేస్తున్నారని ఆయన భార్య కోర్టులో కేసు వేశారు. కానీ ఆ ఫోన్ ను తాము ఇంకా ఓపెన్ చేయలేదని సిట్ అధికారులు ప్రకటించారు. ఇప్పుడు ఓపెన్ చేయడానికి కోర్టు అనుమతి తీసుకున్నారు.

ముందుజాగ్రత్తగా వెంకటేష్ నాయుడు డాటా అంతా డిలీట్ చేసి ఉంటారు. కానీ రికవరీ చేయడానికి కావాల్సినంత సాంకేతికత సిట్ వద్ద ఉంటుంది. అందుకే డిలీట్ చేసినా.. మళ్లీ రిట్రీవ్ చేయగలరు. ఇప్పుడు ఆయన ఫోన్ నుంచి ఎన్ని కథలు బయటకు వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. చెవిరెడ్డి మొత్తం క్యాష్ హ్యాండిలింగ్ ఆయన ద్వారానే చేశారు. వీడియో సాక్ష్యాలు పంపమని కోరినట్లుగా చెబుతున్నారు. ఆయన ద్వారానే మనీలాండరింగ్ చేశారు. వెంకటేష్ నాయుడు చాలా ఇంపార్టెంట్ కాబట్టే ఆయనను తీసుకుని దేశం దాటిపోవాలనుకున్నారు.

వెంకటేష్ నాయుడు ఫోన్లో ఏ సమాచారం దొరికినా అది చెవిరెడ్డి మెడకే చుట్టుకుంటుంది. అందులో సందేహం ఉండదు. ఇప్పుడు చెవిరెడ్డి మరింతగా జైల్లో రచ్చ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. వారు పెట్టుకున్న బెయిల్ పిటిషన్లు పెండింగ్ లో ఉన్నాయి. మిథున్ రెడ్డి కి, ఇతర నిందితులకు బెయిల్ ఇచ్చిన తీరుపై సిట్ హైకోర్టును ఆశ్రయించడంతో తదుపరి ఆదేశాల వరకూ లిక్కర్ కేసులో బెయిల్ పిటిషన్లు విచారించవద్దని ఏసీబీ కోర్టు న్యాయమూర్తికి హైకోర్టు సూచించింది.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి





నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా దమాయిగూడ అక్టోబర్ 15 దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని చీర్యాల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకట్ రెడ్డి అన్నారు. చీర్యాల డబుల్ బెడ్ రూం కాలనీలో నెలకొన్న పలు సమస్యలను స్థానిక కాలనీ వాసులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా బుధవారం అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యల గురించి కాలనీ వాసులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఆయా సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కీసర మండల బిజెపి అధ్యక్షుడు కోళ్ల బాలరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని అందుకుఅవసరమైన చర్యలన్ని సకాలంలో తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు...






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 15 రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని అందుకుఅవసరమైన చర్యలన్ని సకాలంలో తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై కలెక్టర్లతో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు,పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్ సాధించిందన్నారు. స్వతంత్ర భారతదేశంలోనే ఈ వానాకాలంలో అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్, అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపద్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలని, నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేసారు. త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణా ముందుందని, ఇది రైతుపక్ష పాత ప్రభుత్వ మని రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా ఆయా జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని, గడిచిన యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సమన్వయంతో సత్ఫలితలు సాధించామన్నారు. అధిక దిగుబడి దృష్ట ఈ వానాకాలం కొనుగోళ్లలోనూ అధికారులు మరింత అప్రమత్తంగాఉంటూ, ఏవైన సమస్యలు ఎదురైతే సత్వరం తనను, పౌరసరఫరాల కమిషనర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, అధికారి శ్రీనివస్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

హనుమకొండ జిల్లా 15,నివాస్ న్యూస్ ప్రతినిధి:- సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అందుకే ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ కి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు హనుమకొండ రాంనగర్ లోని ఆయన స్వగృహంలో బుధవారం గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీనేత టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ ప్రెసిడెంట్ భూక్య సాంబయ్య నాయక్ 55వ డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి మాజీ ఎంపీపీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు....

## నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు.



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

వడ్డేపల్లిలో జరిగిన కార్యక్రమంలో కాంతమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీలో విద్యుత్ సంఘాల సమ్మె వాయిదా




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

ఏపీలో విద్యుత్ సంఘాల సమ్మె వాయిదా పడింది. సీఎస్ విజయానంద్, విద్యుత్ సీఎండీలో నిన్న విద్యుత్ సంఘాల నేతలు చర్చలో పాల్గొన్నారు. కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, మరికొన్ని పెండింగ్లో ఉన్నాయని జేఏసీ నేత కృష్ణయ్య తెలిపారు. ప్రధాని మోదీ పర్యటన కారణంగా సమ్మెను రెండు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి చర్చలకు హాజరై, ఆ తర్వాత సమ్మెపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.


## ఏపీలో రాజ్ భవన్ నిర్మాణానికి రూ.212 కోట్లు విడుదల




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

ఏపీ రాజధాని అమరావతిలో కీలక నిర్మాణాలకు ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తోంది. నిన్న సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించగా.. నేడు రాజ్ భవన్ నిర్మాణానికి రూ.212.22 కోట్ల నిధులు కేటాయించింది. దీనిలో గవర్నర్ నివాసంతో పాటు సీనియర్ అధికారుల క్వార్టర్లు, ఇతర సహాయక సిబ్బందికి ప్లాట్ల నిర్మాణాలను కూడా చేపట్టబోతున్నట్లు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ జీవో జారీ చేశారు.

## గురువారం శ్రీశైలంలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ట్రయల్ రన్.



**శ్రీశైలం నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

శ్రీశైలంలో గురువారం ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో, ఆయన కాన్వాయ్ కోసం ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ సందర్భంగా రెండు గంటల పాటు శ్రీశైలం ప్రధాన మార్గాల్లో వాహనాల రాకపోకలను నిలిపివేసి, రూట్ క్లియరెన్స్ చేపట్టారు. భద్రతా విభాగం, పోలీసు శాఖలు కలిసి మొత్తం మార్గాన్ని పరిశీలించాయి. ప్రధాని పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంతరాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

### ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి: సుప్రీం కోర్ట్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది..

## ఛత్తీస్గఢ్లో భారీ సంఖ్యలో లొంగిపోయిన మవోయిస్టులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

ఛత్తీస్గఢ్లోని కాంకేర్ జిల్లాలో 50 మంది మావోయిస్టులు బీఎస్ఎఫ్ క్యాంపులో లొంగిపోయారు. సుక్మా జిల్లాలో మరో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. లొంగిపోయిన మావోయిస్టులపై మొత్తం రూ. 50 లక్షల రివార్డు ప్రకటించారు. ఈ సంఘటనలు ఛత్తీస్గఢ్లో మావోయిస్టుల కార్యకలాపాలపై ప్రభావం చూపనున్నాయి.

## ఫోటోల కోసం బీజేపీ నేతల కొట్లాట

### అధ్యక్షుడు రామచంద్రరావు ముందే వాగ్వాదం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

హైదరాబాదులోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘాల నేతలకు, బీజేపీ నేతలకు మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ నెల 18న జరగనున్న రాష్ట్ర బంద్కు మద్దతు కోరేందుకు బీసీ సంఘం నేత ఆర్. కృష్ణయ్యతో పాటు ఇతర నాయకులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావును కలిశారు. అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఫొటోలు దిగే విషయంలో నేతల మధ్య పరస్పర వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదం తీవ్రరూపం దాల్చి ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లింది. కృష్ణయ్య, రాంచందర్రావు వారించినా నేతలు వెనక్కి తగ్గలేదు. చివరకు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## 1995 అక్టోబర్ 15న మొదలైన ఉద్యోగ ప్రస్థానం 30 సంవత్సరాలుగా దిగ్విజయంగా పూర్తి చేసుకొని 31 సంవత్సరంలోకి అడిగేసిన సందర్భంగా





**హనుమకొండ జిల్లా అక్టోబర్ 15 న్యూస్**

సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ /డి పి ఈ ఓ/ డి పి ఈ ఓ వరంగల్ అర్బన్ ఆధ్వర్యంలో 1995 కానిస్టేబుల్స్ బ్యాచ్ అందరి సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హనంకొండ అర్బన్, కిలా వరంగల్, కాజీపేట్, డిటిఎఫ్ సిఐ మరియు ఎస్ఐ వివిధ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ మరియు మినిస్టీరియల్ సిబ్బంది మరియు హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ అసోసియేషన్ వారుపాల్గొనడం జరిగింది.

## అజ్మీర నందా నాయక్ అంతక్రియలో పాల్గొన్న లావుడియా రాజు నాయక్ కరణ్ గోవర్ధన్ హేమా నాయక్ సునీల్ బంధుమిత్రులు






**భూపాలపల్లి జిల్లా అక్టోబర్ 15 న్యూస్**

భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల్ గోపాలపురం గ్రామంలో ఈరోజు అనారోగ్య కారణంగా హల్మకొండ శ్రీ చక్ర హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణం పొందిన అజ్మీర నందా నాయక్ తమ్ముడు కొడుకులను అజ్మీర ఆనంద దేవి రవి నాయక్, ప్రవీణ్, బంధువులను కలిసి మనోధైర్యాన్ని తెలుపుతూ మృతదేహాన్ని చిట్యాల మండల్ గోపాలపురం గ్రామంలో ఈరోజు అజ్మీర నందా నాయక్ మృతదేహానికి పూలమాలలేసి నివాళులు అర్పించిన లావుడియా శారద రామ్ నాయక్ చాందీ దాసు నాయక్, జ్యోతి బాలు నాయక్, సరోజన, విజయ రఘురాం, లావుడియా కరణ్ నాయక్, గోవర్ధన్ నాయక్, హేమా నాయక్, లావుడియా రాజు నాయక్, సరిత గణపతి నాయక్, హట్కర్ రజిత రాజన్న, మాలోతు సునీత హనుమంతు, వేణు, కిరణ్, సరిత, గోపాల్ నాయక్, సంధ్య సందీప్, ఉదయ్ సింగ్, రాందాస్, సురేష్, ప్రవీణ్, మంజినాయక్, రాజన్న, జగన్ నాయక్ , నవీన్, రాజేష్, వెంకటేష్, సురేష్, అనిల్, మొదలైనవారు అంత్యక్రియలలో పాల్గొన్న బంధుమిత్రులు

## సంగారెడ్డి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం





**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

ఎస్-న్యాబ్, మునిపల్లి పోలీసుల సంయుక్త ఆపరేషన్లో సుమారు 1.30 కోట్ల విలువ గల 260 కిలోల నిషేధిత ఎండు గంజాయి స్వాధీనం. నలుగురు అంతర్రాష్ట్ర అక్రమ రవాణాదారులు అరెస్ట్, బ్రీజ కార్ (TS07FP0710), బొలెరో (OD04L8885), 4-మొబైల్ ఫోన్లు, 130- ప్యాకెట్ల గంజాయి, రూ: 17,500/- నగదు సీజ్ సంగారెడ్డి నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్, మునిపల్లి పోలీసుల పనితీరును అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు తేది: 15-10-2025 నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.గారి ఆదేశానుసారం కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బందితో కలిసి డెక్కన్ టోల్ ప్లాజా, మునిపల్లి వద్ద మధ్య రాత్రి అందాజ 01:30 గంటల సమయంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి సంగారెడ్డి జిల్లా మీదుగా మహారాష్ట్రా వెళుతున్న 1) ఎరుపు రంగు గల బ్రీజ కారు నెంబర్, 2) మహీంద్రా బొల్లేరో కారు OR 02 AM 5025, గల వాటిని ఆపి తనిఖీ నిర్వహించగా 130-ప్యాకెట్ల ఎండు గంజాయిని గుర్తించడం జరిగింది. దాని విలువ సుమారు రూ: 1.30 కోట్లు ఉంటుంది. నిందితులను అదుపులోకి తీసుకొని, వివరాలు అడిగి తెలుసుకొనగా గంజాయి సరఫరాదారుడు రాజ్ కుమార్ చెప్పిన విధంగా చంద్రగిరి, గంజామ్ జిల్లా, ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి అక్రమ రవాణా చేస్తూ, మహారాష్ట్రలోని మాలెగావ్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.

నిందితుల వివరాలు: 1. పిటారా పరిచ్ఛా తండ్రి రెజిస్ పరిచ్ఛా, వయసు: 25 సంవత్సరాలు, కులం హరిజన్, వృత్తి: గంజాయి వ్యాపారం, నివాసం: చువాంగాపూర్ గ్రామం, అంతరబా మండలం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం. 2. దేవిడ్ పాళ్ తండ్రి అబ్బలాం పాళే, వయసు: 23 సంవత్సరాలు, కులం హరిజన్, వృత్తి: హొటల్ వర్కర్, నివాసం: పెట్రోల్ బంక్ సమీపం, గజపతి నగర్, బెరహంపూర్, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం. 3. ధరంఛంద్ పైక్, తండ్రి విజయ్ కుమార్ పైక్, వయసు: 30 సంవత్సరాలు, కులం పైకో, వృత్తి: డ్రైవర్, నివాసం: క్రిస్టియన్ సాహి, మొహనా గ్రామం, మొహనా మండలం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం. 4. సంజీవ్ కుమార్ పరిచ్ఛా, తండ్రి బిజయ్ కుమార్ నాయక్, వయసు: 35 సంవత్సరాలు, కులం హరిజన్, వృత్తి: వ్యవసాయం, నివాసం: చుడాంగాపూర్ గ్రామం, అంతరబా మండలం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా S-Nab నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బంది, క్లూస్ టీం సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓటమికి కారణలు కేటీఆర్ అప్పుడే చెప్పేస్తున్నారా?

**హైదరాబాద్, నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

ఎన్నికల సమయంలో రాజకీయ నేతల వ్యూహాలు రివర్స్ అవకుండా ఉండకూడదంటే చాలా పక్కాగా ఉండాలి. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తరవాత అనుమానాలు వ్యక్తం చేయడం, వేల కొద్దీ దొంగ ఓట్లు చేర్చారని ప్రచారం చేయడం, అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా ఉంటున్నారని చెప్పడం వంటివి ఓటమికి కారణాలుగా ప్రచారంలోకి వెళ్లిపోతాయి. ఇప్పుడు కేటీఆర్ అదే చేస్తున్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో ఇరవై వేల దొంగ ఓట్లు చేర్చారని చెప్పి కేటీఆర్..నేరుగా సీఈవోకు ఫిర్యాదు చేశారు. దానికి ప్రాతిపదిక ఏమిటంటో ఓ ఇంట్లో నలభై ఓట్లు ఉన్నాయని.. అవన్నీ దొంగ ఓట్లేనని ఆయన వాదన. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ గురించి ప్రచారం చేస్తున్నారని కానీ జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఓట్ల చోరీ చేసిందని ఆయన అంటున్నారు. కేటీఆర్ ఇప్పటికే తన ప్రచారానికి హైడ్రాను ఆయుధంగా వాడుకుంటున్నారు. తమకు ఓటేయడం వల్ల ఏం జరుగుతుందో చెప్పడం లేదు. కాంగ్రెస్ కు ఓటేస్తే హైడ్రా వస్తుందని ఇళ్లు కూల్చేస్తుందని భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ కు ఓటు వేయవద్దని చెబుతున్నారు. ఆ వ్యతిరేకతతో తమకు ఓట్లు పడతాయని అనుకుంటున్నారు. ఇలా పూర్తిగా కేటీఆర్ నెగెటివ్ పద్దతిలో జూబ్లిహిల్స్ ప్రచారం చేయడం .. కాస్త తేడాగానే ఉంది. కాంగ్రెస్ పార్టీకి గతంలో ఎప్పుడూ లేనంత బలమైన అభ్యర్థి దొరికాడన్న ప్రచారం జరుగుతున్న తరుణంలో.. కేటీఆర్, హరీష్ రావు ..డిఫెన్సివ్ రాజకీయాలు చేస్తే.. కోలుకోవడం కష్టమవుతుంది.



## ఒకే ఉపాధ్యాయుడు కలిగిన ప్రభుత్వ పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్

**ఆంధ్రప్రదేశ్ లో ఒక్క టీచర్ మాత్రమే ఉన్న పాఠశాలలు 12,912.సింగిల్ టీచర్ తో నడిచే పాఠశాలలు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్.**




**దేశ వ్యాప్తంగా ఒక్క టీచర్ మాత్రమే నడిపే పాఠశాలలు 104,125**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

మొత్తం దేశ వ్యాప్తంగా ఒకే ఉపాధ్యాయుడు నడుపుతున్న పాఠశాలలు 104,125
ఆంధ్రప్రదేశ్ – 12,912
ఉత్తరప్రదేశ్ – 9,508
జారండ్ – 9,172
మహారాష్ట్ర – 8,152
కర్ణాటక – 7,349
లక్షద్వీప్ – 7,217
మధ్యప్రదేశ్ – 7,217
పశ్చిమ బెంగాల్ – 6,482
రాజస్థాన్ – 6,117
ఛత్తీస్‌గఢ్ – 5,973
తెలంగాణ – 5,001

## ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున లొంగిపోయిన మావోయిస్టులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

కాంకేర్ బీఎస్ఎఫ్ క్యాంపులో లొంగిపోయిన 50 మంది మావోయిస్టులు..సుక్మా జిల్లాలో లొంగిపోయిన 27 మంది మావోయిస్టులు.. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.50 లక్షల రివార్డు..

## పండుగ ఆఫర్లు, డిస్కౌంట్‌లపై అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ సూచనలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్15

దీపావళి పండుగ నేపథ్యంలో సైబర్ మోసగాళ్ల ఉచ్చులో చిక్కుకునే అవకాశం ఉందని ప్రజలను హెచ్చరించిన హైదరాబాద్ పోలీస్ శాఖ నకిలీ షాపింగ్ సైట్‌లు, ఫిషింగ్ లింక్‌లు మరియు హానికరమైన యాప్‌లను సృష్టించి గాడ్జెట్‌లు, బహుమతులంటూ సైబర్ మోసగాళ్లు మోసం చేసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని ప్రకటన విడుదల

## టాటా హిటాచి షోరూం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరిని దేశంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.


## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

లొంగిపోనున్న మావోయిస్టు అగ్రనేత ఆశన్న రేపు ఛత్తీస్‌గఢ్ సీఎం ముందు లొంగిపోనున్న ఆశన్న మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న ఆశన్న

## అమరావతి-ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలు, ఆర్టీజీఎస్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖలు అందించిన సేవలు ప్రజా సంతృప్త స్థాయిపై సమీక్షించిన ముఖ్యమంత్రి సమీక్షకు హాజరైన సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్ శాఖల అధికారులు జీఎస్టీ 2.0 సంస్కరణల కారణంగా ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ది తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని సూచించిన సీఎం దీపావళి పండుగ తర్వాత కూడా ప్రజల్లోకి పన్ను తగ్గింపు అంశాన్ని మరింతగా తీసుకెళ్లాలని ఆదేశించిన సీఎం.

## ములకలచెరువు నకిలీ మద్యం కేసు



అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 15

నిందితుల కస్టడీకి తంబళ్లపల్లి కోర్టు అనుమతి 10 మంది నిందితులకు 3 రోజుల కస్టడీ నిందితులను రేపు కస్టడీకి తీసుకోనున్న ఎక్సైజ్ శాఖ ప్రధాన నిందితుడు జనార్ధన్‌రావు అరెస్ట్‌పై.. పీటీ వారెంట్ దాఖలు చేసిన ఎక్సైజ్ పోలీసులు విచారణ రేపటికి వాయిదా వేసిన కోర్టు

# ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్రమంత్రి సీతక్క





ఏటూరునాగారం నివాస్ న్యూస్ అక్టోబర్ 15

పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఎస్. సి. కాలనీ అంగన్వాడీ సెంటర్ సమీపంలో ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో ముస్లిం కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది అని సీతక్క అన్నారు. పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేదల కోసం నిరంతరం పనిచేస్తుందని మంత్రి అన్నారు. ముస్లిం మైనార్టీల కోసం గతంలో ఖబ్రస్తాన్ లకు ప్రహరీ గోడ లను నిధులు ఇచ్చామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ మొదటి విడతలో ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు 140 ఇండ్లు మంజూరి చేసామని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తామని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఏటూరు నాగారం జామ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేసినందుకు మంత్రి కి ముస్లిం సోదరుల తరుపున సీతక్క కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్.RTA డైరెక్టర్ వసంత శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు జమ మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, కోశాధికారి సుజావత్ సర్కార్, సులేమాన్, గీయా, అక్బర్, అబ్దుల్ రావుఫ్, వాజిద్ , చాంద్, ఖలీల్, గౌస్, షరీఫ్ ఖాన్, సలీం, గని , ఖాజా, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కమిటి సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ లోని స్వీట్ షాపులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు.





హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

30– 35 స్వీట్ షాపులు తనిఖీ.. దీవాలి పండుగ నేపథ్యంలో తనిఖీలు.. కనీస రూల్స్ పాటించడం లేదు అని తేల్చిన ఫుడ్ సేఫ్టీ అధికారులు.. స్వీట్ షాపులు అధ్వానంగా కనిపించాయి..

నోటీసులు జారీ చేస్తున్నాం,కొంత శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపుతున్నాం – GHMC ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ మూర్తి రాజ్..

## గోవా మాజీ ముఖ్యమంత్రి రవి నాయక్ కన్నుమూత



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15

గోవా వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ ముఖ్యమంత్రి రవి నాయిక్ అకస్మాత్తుగా గుండెపోటుతో మంగళవారం రాత్రి మరణించారు. 1980లో మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాయిక్, తరువాత కాంగ్రెస్‌లో చేరి 1991, 1994లో రెండు సార్లు సీఎం అయ్యారు. 1998%–%99లో లోక్‌సభా సభ్యుడిగా కూడా సేవలందించారు. 2022 ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. ప్రహ్మాద్ సవంత్ నేతృత్వంలోని ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి గా పనిచేశారు.

## ఆలయ కమిటీ పాలకమండలి సమావేశం

కార్వేటినగరం : శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం నూతన ఆలయ కమిటీ వారి పాలకమండలి ప్రధమ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగిందని ఆలయ అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అజెండా, ఆలయ అభివృద్ధికి కావలసినటువంటి వివిధ అవసరాలను గుర్తించి వాటిని సాకారం చేసుకోవడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసుకోవడం జరిగిందని, అలాగే స్వామి వారి నిత్య కైకర్యాలకు సంబంధించిన, ఆలయ దర్శన సమయాలను, అభిషేక సమయాలను నిర్ణయించడం,ఇక మీదట భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు అందించడం, ఆలయాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ఈ పాలకమండలి ప్రధాన ఉద్దేశమణి తెలిపారు. ప్రత్యేకంగా మంగళవారం స్వామివారి పూజకు షష్టి, కృతిక రోజుల్లో స్వామివారి పూజకు విశేషమైన ప్రాశస్త్యం ఉన్నది, కావున ఆసక్తి ఉన్నవారు ఆ రోజులలో స్వామివారికి ఉభయ దాతలుగా ఏర్పడి స్వామివారి సేవ చేసుకునే అవకాశాన్ని పొందాలనే ఆలోచన ఉన్నవారు, ఈ విధంగా మీ యొక్క సహాయ సహకారాలు ఆలయాభివృద్ధికి అందించాలని పాలకమండలి, భక్తులకు ఆహ్వానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఈవో కృష్ణ నాయక్, సభ్యులు సెల్వి, తులసి, అమరావతి,గోవింద స్వామి, రాధాకృష్ణ, వినయ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ర్యాలంపాడు పునరావాస కేంద్రంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పనులపై కలెక్టర్ సమీక్ష

**జోగులాంబ గద్వాల, నివాస్ న్యూస్అక్టోబర్ 15**

పునరావాస కేంద్రంలో ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలో అన్ని సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయబడుతున్నందున, గ్రామ ప్రజలు ఇక్కడికి వచ్చి ఇళ్లు నిర్మించి జీవితం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. బుధవారం ధరూర్ మండలంలో ర్యాలంపాడు పునరావాస కేంద్రంలోని సదుపాయాలు కల్పించే అంశమై జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి గ్రామస్తులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాలంపాడు గ్రామ ప్రజలు తమ భూములను అందజేయడం వలన,జిల్లాలో 1,80,000 ఎకరాలకు సాగునీరు అందించే 4 టిఎంసిల రిజర్వాయర్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. భూములు కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వాటిని పునరాసవ కేంద్రాలలో అందజేస్తోందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం రోడ్లు, త్రాగునీరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాము, గ్రామ పంచాయతీ భవనాలు, సబ్ సెంటర్లు, అంగన్వాడి కేంద్రాలు, దేవాలయాలు,చర్చిలు లాంటి అన్ని అవసరాలను లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ప్రతి ప్లాన్‌కి అనుగుణంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. భూసేకరణలో 67 ఎకరాల 28 గుంటలు భూమిలో మొత్తం 823 ప్లాట్లను ఏర్పాటు చేయగా, ఇప్పటికే 695 ప్లాట్లును భూ నిర్వాసితులకు మంజూరు చేయడం జరిగిందని, సమస్యలు ఉన్న 5 ప్లాట్లను ఖాళీ ఉన్న ప్లాట్లలో మళ్లీ అందించడం జరుగుతుందని తెలిపారు. 78 ప్లాట్లలో నీరు నిలుస్తున్నందున, మట్టితో భర్తీ చేసి వాటిని లెవెల్ చేస్తామని తెలిపారు. అనుకూలంగా లేని మరో 14 ప్లాట్లను కూడా ఖాళీ ప్లాట్లలో మంజూరు చేయడం జరుగుతుందని, లేదా వాటికి సంబంధించిన నూతన భూసేకరణ కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ సమస్యలు, త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు లింక్ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామానికి స్మశాన వాటికకు స్థలం కేటాయించడం జరుగుతుందని, అలాగే పెండింగ్‌లో ఉన్న షిఫ్టింగ్ చార్జీలను వెంటనే చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ గ్రామంలో 250 పైగా ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన ప్రతి ఒక్కరు తమ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం వారి ఖాతాల్లో నిధులు జమ అవుతాయని, అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించబడతాయని తెలిపారు. అర్హులైన వారికి రెండో విడతలో లబ్ధి పొందేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ప్రభుత్వం ద్వారా అన్ని సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని, లబ్ధిదారులు ప్రతి ఒక్కరు తమ ఇళ్లు నిర్మాణాలను పూర్తిచేసుకుని సంతోషంగా, సౌభాగ్యవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...గద్వాల్ అభివృద్ధిలో ర్యాలంపాడు గ్రామం చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రైతులు తమ



స్వంత వ్యవసాయ భూములను త్యాగం చేయడం వలన, 4 టీఎంసీ రిజర్వాయర్ నిర్మాణం సాధ్యమై, దాని ద్వారా 1,80,000 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని, వారికి తగిన గౌరవం, సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గతంలో ముంపుకు గురైన ఆలూరు,చిన్నోనిపల్లి,నాగర్ దొడ్డి తదితర గ్రామాల్లో ఇప్పటికే అవసరమైన అన్ని రకాల సదుపాయాలు అందజేశామని తెలిపారు. ర్యాలంపాడు గ్రామానికి కూడా అదే విధంగా అన్ని వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ర్యాలంపాడు గ్రామంలో ఎక్కువ మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా గుర్తించి వారికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబం తమకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని, కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామాల్లో స్థిరంగా నివసించాలని సూచించారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ప్రజల సహకారంతోనే ఈ గ్రామం సమృద్ధిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లేఅవుట్ మ్యాప్‌ను పరిశీలించి,అన్ని పనుల వివరాలు,ప్రగతి పనుల పురోగతి గురించి చర్చించారు. అనంతరం గ్రామ ప్రజలు తమ సమస్యల పట్ల జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేకు వినతి పత్రాలను అందజేయగా, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ నరేందర్, నీటి పారుదలశాఖ ఈ.ఈ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాట శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని (డీసీసీ)ఎంపికపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం

**పటాన్ చేరు: అక్టోబర్ 15 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్చెరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు : కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపిక కార్యక్రమం అశోక్ నగర్ లోని సితార గ్రాండ్ హోటల్ లో నిర్వహించబడింది.సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ... జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగాయి. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ సెక్రటరీ సంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ జరిత గారు,జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతారావు నాయకులతో సమీక్ష జరిపారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ– అభిప్రాయ సేకరణ డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు.పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్





అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల ఆక్రందన సభకు పోలీసుల ఆంక్షలా

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బంగారుపాలెం (చిత్తూరు) : ఆక్రందన సభకు ఆంక్షలా అని మామిడి రైతు సంఘ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అన్నారు మామిడి రైతు సంఘం ఆక్రందన సభ బుధవారం మండలంలోని మాధవనగర్ వద్ద బ్రహ్మానంద ఆశ్రమంలో మామిడి సంఘ అధ్యక్షులు జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %%. రైతులు పంటలు దిగుబడి చేపట్టి మార్కెట్లో విక్రయించేటప్పుడు ధరను వ్యాపారి నిర్ణయించడం చాలా బాధాకరమని ఇందుకు ప్రభుత్వం ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని గతంలో మామిడికి నిర్ణయించిన 12 రూపాయలు ధర ప్రతి రైతుకు చెల్లించాలని ప్రభుత్వం ఇచ్చిన నాలుగు రూపాయలు సబ్సిడీ పోగా గుజ్జు పరిశ్రమల నుండి ఎనిమిది రూపాయలు వసూలు చేసి మామిడి రైతులకు అందించాలని ఆక్రందన సభ నిర్ణయించినప్పుడు ప్రజలు ప్రభుత్వం రైతులకు అందించాల్సిన సబ్సిడీ అందించడం హర్షించదగ్గ విషయమని రైతులు పంట దిగుబడు గిట్టుబాటు ధర కోసం ఏకధాటిపై పోరాడితే అంతలో దిగుబడి సాధించని రైతే రాజ్యం రైతు



లేనిది రాజ్యం లేదని జై కిసాన్ జై జవాన్ జవాన్ భారత దేశ సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం ప్రాణాలకు ఇస్తాడని రైతు తోటి ప్రజల ఆకలి తీర్చి రైతు ఆకలితో అశువులు బాస్తున్నాడని రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర క్రిటిసంసారక మందులు లో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నదని దీనివలన రైతు అధోగతి పాలవుతున్నాడన్నారు మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ఉద్యమం తీవ్రత చేస్తాం మామిడి సంఘ జిల్లా అధ్యక్షులు జనార్ధన్ మామిడి గిట్టుబాటు ధర కల్పించకపోతే ఉద్యమం అధికమవుతుందని రైతుల ఉద్యమం ప్రభుత్వం ఇదివరకు చూడలేదని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్టులను రద్దుచేసి రైతు చట్టాలను కొనసాగించేందుకు చేపట్టిన ఉద్యమం మరొక మునిపే మామిడి రైతులు ఉద్యమాలు చేపట్టేందుకు సంచితమవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరను కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో మామిడి సంఘం కార్యదర్శి మునీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు రైతు సంఘ నాయకులు హేమలత శివారెడ్డి అఖిలపక్ష జిల్లా నాయకులు శివారెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రభాకర్ సురేంద్ర సంజీవరెడ్డి బి మురళి ఉమాపతి నాయుడు మునిరత్నం నాయుడు శ్రీనివాసులు మోహన్ రెడ్డి జిల్లా రైతు సంఘ కార్యదర్శి శంకరన్ పలువు రైతులు తదితరులు పాల్గన్నారు.

# ఓటు చోరీపై సంతకాల సేకరణను ఉద్యమంగా చేపట్టాలి -కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్ చేరు: అక్టోబర్ 15 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఓటు చోరీపై సంతకాల సేకరణకు పటాన్చెరు నియోజకవర్గంలో,కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ హాజరైయ్యారు. ఓటు చోరీ పద్ధతిలోనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఓటు చోరీపై జరుగుతున్న అవకతవకలను ఓటు తొలగింపు మొదలైన అంశాలను కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు స్థానిక ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని కలిసి పరామర్శించిన మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి



**డిల్లీ హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 15**

ఇటీవల మల్లికార్జున ఖర్గే కి ఫేస్ మేకర్ వేసిన విషయం తెలిసిందే .ఈ సందర్భంగా ఆయన ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ కేంద్ర మంత్రి. ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ శ్రీమతి రేణుక చౌదరి

# ఆర్మీ మేజర్ భరద్వాజకు ఘన నివాళులు



**నివాస్ న్యూస్ ప్రతినిధి** గుంటూరు : రాజస్థాన్‌లోని సైనిక శిబిరంలో యుద్ధ విన్యాసాలు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో వీరమరణం పొందిన మేజర్ టిఎస్‌టి భరద్వాజ్ పార్థివదేహానికి బుధవారం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎస్.పి. వకుల్ జిందాల్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నజీర్ అహ్మద్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఆర్డీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు భరద్వాజ్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. పోలీస్ శాఖ తరపున గౌరవ వందనం సమర్పించి ఘన నివాళులు అర్పించారు. సంగడిగుంట నుంచి శ్మశాన వాటిక వరకు భౌతికకాయంతో ఊరేగింపు జరిగింది. భరద్వాజ్ తండ్రి ఉపేంద్ర కుమార్, కుటుంబ సభ్యులతో కలెక్టర్ మాట్లాడి, ధైర్యం చెప్పారు.

# పలుచోట్ల 'పోషణ్ మహా'



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

యలమంచిలి : మండలంలోని చించినాడ గ్రామంలో బుధవారం పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా దొరికే ఆహార ఉత్పత్తులపై అవగాహన కల్పించడంతోపాటు గర్భిణులు, బాలింతలకు పోషకాహార వంటకాలపై పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్‌వైజర్ ఎంఎన్.పద్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని, చేతులను శుభ్రపరచుకొనే ఏడురకాల విధానాలను అందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీలు బి.రజని, కె.భారతి, ఎన్.సుజాత, జి.సత్య జ్యోతి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత అలవాటు చేసుకుంటే ఆరోగ్యం చేకూరుతుందని సచివాలయ మహిళా పోలీస్ రేనా లోయస్ అన్నారు. పోషణ్ మహా కార్యక్రమం సందర్భంగా ఆచంట వేమవరం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, తల్లులకు చేతులు ఏవిధంగా శుభ్రం చేసుకోవాలనే విషయంపై ఏడు రకాలుగా శుభ్రత పై అవగాహన కల్పించారు.

# నేరాల నియంత్రణ, గంజాయి కట్టడి

తెనాలి : పట్టణంలో నేరాల నియంత్రణకు, గంజాయి కట్టడి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. పట్టణంలో మంగళవారం పట్టపగలు నడిరోడ్డుపై ఓ వ్యక్తి హత్యకు గురైన నేపథ్యంలో ఎస్పీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. వన్ టౌన్, 3 టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లను ఆయన తనిఖీ చేశారు. ఆయా స్టేషన్లో పరిధిలో రౌడీ షీటర్ల వివరాలు, వారి కౌన్సెలింగ్ విధానాన్ని డీఎస్పీ బి.జనార్ధనరావు ద్వారా తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెనాలి పట్టణంలో రౌడీ షీటర్ల ఆగడాలను కట్టడి చేస్తామన్నారు. పదేపదే నేరాలకు పాల్పడితే వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని, పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని చెప్పారు. గంజాయి విక్రయించేవారు, వినియోగించే వారిపై కూడా కేసులు నమోదు చేసి, వారికి శిక్షలు పడేలా చూస్తామన్నారు. మహిళల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, పాఠశాలలు, కళాశాలల వద్ద డ్రోన్ నిఘా ఉంటుందని, నిత్యం నిఘా ఉంచేందుకు శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని చెప్పారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే కేసులు నమోదు చేసి, 60 రోజులలో ఛార్జ్ షీట్ దాఖలు చేస్తామని, కఠిన శిక్షలు అమలయ్యేలా చర్యలు ఉంటాయని చెప్పారు.

# సిఆర్‌డిఎ అధికారులపై రైతుల ఆగ్రహం

తుళ్లూరు : సిఆర్‌డిఎ అధికారుల వైఖరిపై రాజధాని రైతులు మండిపడ్డారు. నిర్ణీత సమయానికి కమిషనర్ కన్నబాబు రాకపోవడంతో మందడం రైతులు గ్రామసభను బారుకాట్ చేశారు. రెండ్రోజుల క్రితం గుంటూరులో రాజధాని రైతు జెఏసి సమావేశం జరిగింది. సమావేశంలో రైతులు తమ సమస్యలపై నిరసన గళం వినిపించారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధానిలో సిఆర్‌డిఎ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ రైతులు సమస్యలను మంత్రి నారాయణ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పరిష్కరిస్తారని, అవసరం అనుకుంటే తానే చూసుకుంటానని చెప్పారు. ఈ నేపథ్యంలో సిఆర్‌డిఎ అధికారులు బుధవారం రాత్రి రాజధాని ప్రాంతం మందడంలోని సాయిలక్ష్మీ కృష్ణా కల్యాణ మండపంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఆరు గంటలకు కమిషనర్ కన్నబాబు వస్తారని ప్రచారమవడంతో రైతులు పెద్ద సంఖ్యలో గ్రామసభకు వచ్చారు. కమిషనర్ రాత్రి 8 గంటలైనా రాకపోవడంతో అప్పటిదాకా ఎదురుచూసిన రైతులు తీవ్ర అసహనానికి గురయ్యారు. రైతుల పట్ల సిఆర్‌డిఎ అధికారులు చులకన భావంతో వ్యవహరిస్తున్నారని మండిపడి గ్రామసభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అధికారులు ఎంత వారించినా వినలేదు. మిగిలిన కొద్ది మంది రైతులు రోడ్డుపై నిలుచున్నారు. ఇంతలో సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ భార్గవ్ తేజ్ గ్రామసభ దగ్గరకు వచ్చారు.